## క్లుప్తంగా

### పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు తెలపండి



మాట్లాడుతున్న ఎంపీడీఓ రాజారాం

**వేంసూరు:** రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలపై ఏమైన అభ్యతరాలు ఉంటే తెలపాలని ఎంపీడీఓ పరిమి రాజారాం నాయకులను కోరారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని 13 ఎంపీటీసీ స్థానాలకు గాను 69 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఎంపీడీఓ తెలిపారు. అభ్యంతరాలు తెలపాలని కోరాగా.. మండలంలో వెంకటపురం పంచాయతీ లక్ష్మీనారాయణపురం, చౌడవరం పంచాయతీ రాజుగూడెంలో, అడసర్లపాడులో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాజ్జీ ప్రసాద్, ఎస్సై వీర ప్రసాద్, ఎంపీఓ రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

### బోర్డర్ చెక్‌పోస్ట్ పరిశీలన

**బోనకల్:** తెలంగాణ – ఆంధ్రా సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన బోర్డర్ చెక్‌పోస్ట్‌ను తహసీల్దార్ పున్నం చందర్, ఆర్ఐ లక్ష్మణ్‌నాయక్ గురువారం పరిశీలించారు. బర్డ్‌ఫ్లూ నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఈ చెక్‌పోస్ట్‌లో వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఆంధ్రా నుంచి కోళ్లతో వచ్చే వాహనాలను అనుమతించవద్దని సూచించారు.

### వైద్య శిబిరం విజయవంతం



కంటి పరీక్ష చేస్తున్న వైద్యుడు

**ముదిగొండ:** మండల పరిధిలోని గోకినేపల్లిలో మ్యాక్స్‌విజన్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం గురువారం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యాధికారులు.. గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మ్యాక్స్‌విజన్ వైద్యశాల కోఆర్డినేటర్లు ప్రశాంత్, దేవేంద్రం, కౌన్సిలర్ శ్రీనివాస్, గ్రామస్తులు శ్రీనివాస్‌యాదవ్, వెంకటనారాయణ, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**సింగరేణి ఆధ్వర్యంలో..**

**సత్తుపల్లిరూరల్:** సింగరేణి ప్రభావిత ప్రాంతమైన చెరుకుపల్లిలో గురువారం సింగరేణి సంస్థ ఆధ్వర్యాన వైద్యాధికారులు గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ శిరీష, మేనేజర్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి అఖిల్, వెల్ఫేర్ ఆఫీసర్ విజయ్‌సందీప్ పాల్గొన్నారు.

### యువకుడు అదృశ్యం

**చింతకాని:** చింతకానికి చెందిన ఈసరం సాయిచంద్ కానరాకుండా పోవడంతో ఆయన కుటుంబీకుల ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు. ఈనెల 11న బైక్‌పై వెళ్లిన ఆయన తిరిగి రాలేదని, ఎక్కడ వెతికినా ఆచూకీ లేకపోవడంతో సాయి తల్లి ఫిర్యాదు చేసింది.

### ఎంపీడీఓకు సన్మానం



ఎంపీడీఓ శ్రీనివాసరావును సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ పూర్ణయ్య

**చింతకాని:** చింతకాని ఎంపీడీఓగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన చుంచు శ్రీనివాసరావును మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందిస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీఓను కోరారు.

### టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థి ప్రతిభ

**సత్తుపల్లిరూరల్:** కాకర్లపల్లి కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలల స్థాయిలో గురువారం జరిగిన టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ బహుమతి, క్విజ్ పోటీల్లో ద్వితీయ బహుమతి పొందిన తోగూడెం పాఠశాల విద్యార్థి గుదే నాగచైతన్యకు ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు బహుమతి అందించి సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, కాంప్లెక్స్ పరిధిలోని హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పరామర్శ..

**ఎర్రుపాలెం:** మండలంలోని రేమిడిచర్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు బత్తుల పుల్లారావు సతీమణి పుల్లమ్మ ఇటీవల మృతి చెందింది. గురువారం ఆమె దశదిన కర్మను కుటుంబ సభ్యులు నిర్వహించగా లింగాల కమల్‌రాజ్ హాజరై పుల్లమ్మ చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కవిత, నాయకులు పాల్గొన్నారు.




# ఆ పంచాయతీల్లో ఎన్నికలు ఉన్నట్టా.. లేనట్టా ?!

**కల్లూరు మున్సిపాలిటీగా ప్రతిపాదన**
- సత్తుపల్లి మున్సిపాలిటీలో మరో మూడు పంచాయతీలు
- ఎన్నికల కసరత్తు చేస్తున్న అధికార యంత్రాంగం

**సత్తుపల్లి:** ఓ వైపు మున్సిపాల్టీగా ప్రతిపాదనలు.. మరో వైపు ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో రాజకీయంగా గందరగోళం నెలకొంది. కల్లూరు మేజర్ పంచాయతీని మున్సిపాలిటీగా ప్రజలు ఆమోదం తెలిపితే మారుస్తామని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇటీవల ప్రకటించారు. దీనికి అనుగుణంగానే మున్సిపాలిటీలో విలీనం చేసేందుకు కల్లూరు, కప్పలబంధం, పుల్లయ్యబంజరు, కిష్టయ్యబంజరు, హనుమాతండ, పడమ లోకవరం, తూర్పులోకవరం, వాచ్యానాయక్‌తండ పంచాయతీలు తీర్మానాలు చేసి ఆమోదించాయి. వీటన్నింటిని కలిపి అధికారులు కల్లూరు మున్సిపాలిటీగా చేసేందుకు ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి నివేదించారు. జనవరి 4న అశ్వారావుపేట మున్సిపాలిటీకి క్యాబినెట్ ఆమోదంతో కలిపి కల్లూరు మున్సిపాలిటీని కూడా చేర్చుతారని ప్రచారం జరిగింది. అయితే ఆదిశగా ఎటువంటి ప్రయత్నాలు జరగలేదు. దీంతో మున్సిపాలిటీ ఎన్నికలు జరుగుతాయా..?, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తారా అనేది సందిగ్ధత నెలకొంది. కల్లూరు మండలంలో విలీన పంచాయతీల్లో నాలుగు ఎంపిటీసీల పరిధి ఉంది. కల్లూరు పట్టణంలో మూడు, కప్పలబంధం-1 ఎంపీటీసీగా ఉంది. వాచ్యానాయక్‌తండ పంచాయతీ లింగాల ఎంపీటీసీ పరిధిలోకి వస్తుంది. దీంతో ఆయా గ్రామాలలో ఎన్నికల సందడిపై తలోరకంగా చర్చించుకుంటున్నారు.

**సత్తుపల్లి మున్సిపాలిటీలో..**

సత్తుపల్లి మున్సిపాలిటీలో ఇప్పటికే 23 వార్డులు ఉన్నాయి. కిష్టారం పంచాయతీలోని కొమ్మేపల్లి గ్రామాన్ని సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో పునరావాస గ్రామంగా చేర్చటం, సింగరేణి క్వార్టర్స్ రావటంతో అక్కడ వార్డుల విభజన అయ్యే అవకాశం ఉంది. గతంలో కొమ్మేపల్లి గ్రామానికి చెందిన ఓటర్లు కిష్టారం ఎంపీటీసీ, పంచాయతీ పరిధిలోకి వచ్చేవారు. ఈ ఓట్లన్నీ సత్తుపల్లి మున్సిపాలిటీలోకి మార్చాల్సి ఉంది. ఇకపోతే సత్తుపల్లి మున్సిపాలిటీకి ఆనుకోని ఉన్న కొత్తూరు, గౌరిగూడెం, కాకర్లపల్లి పంచాయతీలు సత్తుపల్లి మున్సిపాలిటీలో విలీనం చేయాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి. ఆయా గ్రామాల పరిధిలో మూడు ఎంపీటీసీలు, మూడు జెడ్పీటీసీల ఓటర్లు ఉన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీలో విలీనం చేస్తే ఆయా గ్రామాల ఓటర్లకు ఎన్నికలు ఉంటాయా..? ఉండవా అనే చర్చ జరుగుతోంది.

**అధికారుల కసరత్తు..**

ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల చేసినా ఎన్నికలు నిర్వహించేందుకు మండల స్థాయి అధికారులు సిద్ధమౌతున్నారు. ఇప్పటికే మండలాల్లో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించారు. బాలెట్‌బాక్స్‌లు, సిబ్బంది ప్రక్రియ అంతా సిద్ధం చేసుకుంటున్నారు. కల్లూరు మున్సిపాలిటీగా ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాకపోవటంతో పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు అధికార యంత్రాంగం పనులు చేసుకుంటూ పోతుంది. అదే విధంగా రాజకీయ పార్టీలు కూడా పంచాయతీ, మున్సిపాలిటీలను పట్టించుకోకుండా రాజకీయ కార్యకలాపాలను ఉధృతం చేశారు.



కల్లూరు మండలంలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహిస్తున్న అధికారులు (ఫైల్)

## వేతనాల కోసం వినూత్న నిరసన




మోకాళ్లపై కూర్చుని నిరసన చేస్తున్న కార్మికులు

**కల్లూరు:** నాలుగు నెలలుగా పెండిగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని వ్య.కా.సం జిల్లా నాయకుడు దండి ఆదినారాయణ అన్నారు. గురువారం కల్లూరు ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ఆస్పత్రి సిబ్బంది మొకాళ్లపై నిల్చుని నిరసన తెలిపారు. ఆస్పత్రిలో పనిచేసే శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డులు వారం రోజులుగా పలు విధాలుగా రాజువారి కార్యక్రమంలో భాగంగా ఆందోళనలు చేపడుతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. నాలుగు నెలలైనా వేతనాలందరకి కార్మికులు ఇబ్బందులు పడుతుంటే.. ఇటు ప్రభుత్వానికి, అటు కాంట్రాంక్టర్‌కు ఎలాంటి చలనం లేదన్నారు. ఈ విషయంపై జనవరిలో సమ్మె నోటీస్ ఇచ్చానా స్పందన లేదంటే విడ్డూరంగా ఉందన్నారు. అనంతరం ఆస్పత్రిలో అధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు రాంబాబు, సత్తుపల్లి డివిజన్ మహిళా సమైక్య కన్వీనర్ రంజాన్, నాయకుడు దయాకర్, కార్మికులు వంశీ, ప్రమోద్, నాగమణి, కోటేశ్వరి, సరోజిని, జాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత మార్కుల పరిశీలన

**మధిర:** మండలంలోని మర్లపాడు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల అంతర్గత మార్కులను గురువారం ఉపాధ్యాయుల బృందం పరిశీలించారు. అనంతరం విద్యార్థుల రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సెస్సీ విద్యార్థులకు వార్షిక పరీక్షలపై తగు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విజయశ్రీ, ఉపాధ్యాయుల బృందం షేక్ నాగూర్ వలీ, జ్యోతి, షేక్ లాల్ మహ్మద్, గుర్రం శ్రీనివాసరావు, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సాబీర బేగం, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రమాదేవి, వీరయ్య, వెంకటేశ్వరస్వామి, రాయల రవి, లకావత్ బంగారు, తదితరులు పాల్గొన్నారు.



పరిశీలనకు వచ్చిన ఉపాధ్యాయుల బృందం

### అనుచిత పోస్టులు పెట్టొద్దు..



ఏసీపీ రెహమాన్

**వైరా/ఎర్రుపాలెం:** సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషపూరిత వాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని వైరా ఏసీపీ ఎంఏ రెహమాన్, ఎస్సై వెంకటేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ.. రాజకీయ, కుల, మత, ప్రాంతీయ విభేదాలకు తావు ఇచ్చేలా శాంతి భద్రతలకు విఘాతం కలిగేగిచొద్దని.. వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్, వంటి సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రూప్ అడ్మిన్‌లు కూడా జాగ్రత్తగా ఉండాలని లేకపోతే మీరే బాధ్యతలు వహించాల్సి వస్తుందన్నారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసుల పర్యవేక్షణ ఉంటుందన్నారు.

### సాయినాథుడికి ప్రత్యేక పూజలు

**ఎర్రుపాలెం:** మండలంలోని తక్కెళ్లపాడు, భీమవరం, ఎర్రుపాలెం గ్రామాల్లోని ఆలయాల్లోని బాబా విగ్రహాలకు గురువారం ఆలయ అర్చకులు పంచామృతాలతో అభిషేకాలు చేశారు. పూజలు చేసి కర్పూర హారతులిచ్చారు. భక్తులు బాబాని దర్శించుకుని పూజలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీసాయి నిలయంలో దాత చైల్డ్ ఎయిడ్ ఫౌండేషన్ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### 15నుంచి సేవాలాల్ జయంతి ఉత్సవాలు

**కల్లూరు:** ఈ నెల 15నుంచి శ్రీ సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని కల్లూరు ఆర్డీఓ ఎల్ రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెనుబల్లి మండలంలోని గంగాదేవిపాడులో ఉదయం 9గంటలకు ప్రారంభమవుతాయన్నారు. కావున నియోజకవర్గంలోని ఐదు మండలాల బంజార సోదర, సోదరీమణులు మరియు ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

### నేడు విద్యుత్ సరఫరా బంద్

**తల్లాడ:** మండలంలోని పినపాక ఫీడర్‌లో మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తల్లాడ విద్యుత్ శాఖాదికారి రాయల ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గొల్లగూడెం, మంగాపురం, రెడ్డిగూడెం, అంబేడ్కర్‌నగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

### విగ్రహాల ఏర్పాటును ఆపాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

**తల్లాడ:** తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో బీజేపీ నాయకులు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న విగ్రహాలను ఆపాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు మండల అధికారులకు వినతులు అందించారు. విగ్రహాలు ఏర్పాటు వలన ట్రాఫిక్‌కు అంతరాయ కలుగుతుందని తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీఓ చంద్రమౌళి, ఎస్సై బి.కొండల్‌రావు, ఈఓ కృష్ణార్జునరావు లకు వినతులు అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కిరణ్, రాము, జమాల్, నరసింహారావు, బుజ్జిబాబు పాల్గొన్నారు.

### నిబంధనలు పాటించాలి

**వేంసూరు:** ద్విచక్ర వాహనదారులు నిబంధనలు తప్పక పాటించాలని వేంసూరు ఎస్సై వీర ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రతీ వాహనదారులు హెల్మెట్ ధరించాలని, పత్రాలు దగ్గర ఉంచాలన్నారు. ఈ వాహన తనిఖీల్లో 21 ద్విచక్ర వాహనాలకుగాను 61 చాలనాలు రూ.15,720 రికవరీ చేయడం జరిగిందన్నారు. ఏఎస్సైలు వెంకటేశ్వరరావు, జయబాబు, కానిస్టేబుళ్లు పాల్గొన్నార

### ఆలయానికి రూ.1.11లక్షల విరాళం



దాతను సన్మానిస్తున్న ఆలయ బాధ్యులు

**సత్తుపల్లిటౌన్:** సత్తుపల్లి ద్వారకాపురి కాలనీలో మార్చి 9వ తేదీన ప్రతిష్ఠాపన జరగనున్న శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు విరాళాలు అందజేస్తున్నారు. ఇందులో భాగంగానే సత్తుపల్లికి చెందిన తాటికొండ లీలా వెంకటరాజు - చైతన్య దంపతులు గురువారం రూ.1.11 లక్షల విరాళం అందజేయగా ఆలయ నిర్వాహకులు ద్రోణంరాజు మల్లికార్జునశర్మ, వందనపు సత్యనారాయణ, చంద్రారెడ్డి, సోమిశెట్టి శ్రీధర్ పాల్గొన్నారు.

### దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ



వీల్‌చైర్లు అందిస్తున్న ఎస్సై రామారావు, చేనేత ఫౌండేషన్ సభ్యులు

**కారేపల్లి:** మండలంలోని వివిధ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థులకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మంలో జరిగిన ఓ కార్యక్రమంలో వీల్‌చైర్స్ అందజేశారు. మండలంలోని గాంధీనగర్, గేట్ కారేపల్లి, మాధారం, కోమట్లగూడెం, సంద్రలగూడెం గ్రామాలకు చెందిన దివ్యాంగులు షేక్ జైన, కొర్ర అమ్ము, యదల్లపల్లి సాన్వి, జగటి స్రవంతి, మూతి ప్రవళిక లకు ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవి వెనిగల్ల, జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్సై రామారావు వీల్‌చైర్లను అందించారు. కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ ప్రతినిధులు నవీన్, రషీద్, ముత్తినేని సురేష్, ఎంఆర్‌సీ సిబ్బంది వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

### పాఠశాలకు వితరణ

**ఎర్రుపాలెం:** మండలంలోని జమలాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన వాటర్ ప్యూర్ ఫైర్ గ్రీజర్‌ను, లాపురం గ్రామానికి చెందిన అల్లూరి విష్ణుమూర్తి ప్యూర్ ఫైర్ వాటర్ ఫిల్టర్‌ను వితరణ చేశారు. గురువారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వాటిని హెచ్‌ఎం నాగులవంచ జ్యోతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకృష్ణ, వత్సలాదేవి, పద్మజ, తిరుమల, సుమలత, లక్ష్మి, శ్రీను, రిటైర్డ్ వీఆర్వో కొల్లు గోపాలరావు, నాయకులు తదితరులున్నారు.

### పెండింగ్ ఫీజులు విడుదల చేయాలి

**వైరా:** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబార్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పూర్తి స్థాయిలో విడుదల చేయాలని పీడీఎస్‌యూ జార్జిరెడ్డి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మందా సురేష్ డిమాండ్ చేశారు. గురువారం వైరాలో నిర్వహించిన సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి 30 శాతం నిధులు విడుదల చేయాలన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, రీయింబార్స్‌మెంట్‌లు ఇంతవరకు విడుదల చేయలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ అజయ్, సందీప్, నరేష్, ప్రశాంత్, నాగేశ్వరరావు, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినగడ్డకు సేవ చేయడం అభినందనీయం



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాసరెడ్డి

**కొణిజర్ల:** పుట్టి పెరిగిన గడ్డకు సేవ చేయాలనే అలోచన అభినందనీయమని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని కొండవనమాలలో వత్సవాయి వెంకయ్య, వెంకట్రావమ్మ జ్ఞాపకార్థం శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ వత్సవాయి రవి, మాజీ ఎంపీపీ గోసు మధు సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేశారు. ఈ ప్లాంట్‌ను వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌తో కలిసి మంత్రి ప్రారంభించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, నాయకులు సూరంపల్లి రామారావు, వడ్డె నారాయణరావు, కోసూరి శ్రీను, దొబ్బల సౌజన్య, చెరుకుమల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రణాళికతో చదవాలి



మాట్లాడుతున్న మోటివేటర్ రాణా ప్రతాప్

**ఎర్రుపాలెం:** విద్యార్థులు ప్రణాళికతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మోటివేటర్ రాణా ప్రతాప్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహించిన మోటివేషన్ తరగతులకు హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పరీక్షలు రాసే విధానం వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చావా జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ప్రతి విషయంలో ఆసక్తిగా ఉండాలి..**

**తల్లాడ:** విద్యార్థుల్లో పట్టుదల, ఆలోచన శక్తి పెరగాలంటే ప్రతి విషయంలో ఆసక్తిగా ఉండాలని హైదరాబాద్‌కు చెందిన డాన్‌బోస్కో ఫాదర్ జస్టిన్ అన్నారు. తల్లాడ మండలం పినపాక డాన్‌బోస్కో పాఠశాలలో గురువారం విద్యార్థులకు మోటివేషన్, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. అనతరం ఫాదర్ జస్టిన్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఫాదర్ జస్టిన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో డాన్ బోస్కో ప్రిన్సిపాల్ ఫాదర్ ప్రదీప్‌రెడ్డి, జోసఫ్, రవి, సిస్టర్ కిరణ్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట పరిశీలన

**బోనకల్:** మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారులు గురువారం పరిశీలించారు. పంటలకు సాగర్‌నీరు అందక పంట ఎండిపోతుండగా రైతుల జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. వ్యవసాయాధికారులు పరిశలించారు. నీరందక పంటమొత్తం ఎండిపోయిందని నష్టపరిహారం ఇప్పించాలని రైతులు ఏఈఓ రజితను కోరగా.. సమస్యను ఉన్నత అధికారులకు వివరిస్తానన్నారు.

**పంటలను ఎండనివ్వం..**

**బోనకల్:** ఎండిపోతున్న మొక్కజొన్న పంటలకు సాగర్‌నీరు అందేలా అధికారులతో మాట్లాడుతామని ఆత్మకమిటీ చైర్మన్ కర్నాటి రామకోట్యేరావు అన్నారు. మండలంలోని ఆళ్లపాడు - నారాయణపురం మేజర్ కాలువ కింద సాగుచేస్తున్న పంట పొలాలను గురువారం పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ డైరెక్టర్ పాపారావు, రైతులు షేక్ దస్తగిరి, మరీదు లింగయ్య, రాయల సురేందర్, ఏఈఓ రజిత తదితరులు పాల్గొన్నారు.



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న అధికారులు

## నాలుగో రోజుకు చేరిన రిలే దీక్షలు



దీక్షా శిబిరంలో కాలనీవాసులు

**సత్తుపల్లి:** సింగరేణి సైలోబంకర్‌ను తొలగించి కాలుష్యం బారి నుంచి ప్రజలను కాపాడాలని కోరుతూ కిష్టారం అంబేడ్కర్‌నగర్, బీసీ కాలనీల వాసులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాలుగో రోజుకు చేరాయి. సింగరేణి నిర్లక్ష్యం వల్లే కాలుష్యంతో అనేకమంది అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోతున్నామని కాలనీవాసులు ఆందోళన చేశారు. ఈ దీక్షలకు పలు సంఘాలు మద్దతు తెలిపారు.

**సింగరేణి వాహనాలను అడ్డుకున్న కాలనీవాసులు..**

సత్తుపల్లి ఓసీ పీఓ ప్రహ్లాద్ మైన్‌లోకి వెళ్తుండగా కిష్టారం అంబేడ్కనగర్ వాసులు అడ్డుకున్నారు. సమస్యను పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. పోలీసులు జోక్యం చేసుకొని సర్దిచెప్పటంతో వాహనాలను పంపించారు.

**భూ నిర్వాసితుల వంటావార్పు**

**సత్తుపల్లి:** కొమ్మేపల్లి రెవెన్యూ పరిధిలోని 17.20 ఎకరాలకు పరిహారం ఇవ్వాలంటూ చేస్తున్న రిలే నిరాహారదీక్షలు గురువారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. మా సమస్యను సత్వరం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో మోరంపూడి ప్రసాద్, వాసిరెడ్డి వసుప్రధరాణి, ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

## ఎస్సెస్సీ విద్యార్థులకు వీడ్కోలు..



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్

**ముదిగొండ:** మండలంలోని న్యాలక్ష్మీపురంలోని కేజీబీవీలో గురువారం ఎస్సెస్సీ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహంచారు. బుధవారం పాఠశాల ప్రత్యేకాధికారిణి ఇందిర అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో.. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. విద్యార్థినులు ఇష్టపడి చదవాలని, పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా పలువురి విద్యార్థినుల ప్రతిభను గుర్తించి వారికి బహుమతులు అందించారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందిరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముదిగొండ కాంప్లెక్స్ హెచ్‌ఎం శాంతి, న్యాలక్షీజెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మైత్రి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ అభ్యర్థిని గెలిపించండి



మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డి

**వైరా:** త్వరలో జరగబోయే టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డిని గెలిపించాలని బీజేపీ నాయకులు కోరారు. గురువారంలో వైరాలో నిర్వహించిన వైరా అసెంబ్లీ స్థాయి కార్యశాల సన్నాహక సమావేశం ఆయనతో పాటు ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ శ్రీలత రెడ్డి హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావాలంటే బీజేపీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మనుబోలు వెంకటకృష్ణ, నెల్లూరి కోటేశ్వరరావు, భూక్యా శ్యామ్‌రాథోడ్, బండారు నరేష్, కోసూరి గోపాలకృష్ణ, నల్లమోతు రమేష్, వరదరాజు, చింతనిప్పు రామారావు, ఏపూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సిరెడ్డికి మద్దతుగా..**

**పెనుబల్లి:** మోడల్, గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ నాయకులు గురువారం మండల పరిధిలోని వివిధ పాఠశాలలను సదర్శించి మాట్లాడారు. ఉపాధ్యాయులకు సంవత్సర కాలంగా విడుదల కాని బెనిఫిట్స్‌ని అమలు చేయాలన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.